# స్పెషలైజేషన్లకు ప్రాధాన్యం బ్యాంకింగ్‌లో భారీ రిక్రూట్‌మెంట్

బ్యాంక్ సేవలను అందుకోవడంలో భారతీయులు ఇప్పటికీ ప్రాథమిక దశలోనే ఉన్నారని చెప్పవచ్చు. ఇదే విషయాన్ని మరో కోణంలో పరికిస్తే యువతరానికి మంచి భవిష్యత్తును అందించే రంగంగా బ్యాంకింగ్ ముందుకు వచ్చింది. బ్యాంకుల్లో ఉద్యోగం అంటే ప్రతిష్ఠాకరంగా కూడా యువత భావిస్తూ వస్తోంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఉద్యోగులను తగ్గించుకునే ప్రక్రియ జోరుగా సాగింది. వాస్తవంలోకి తొంగి చూస్తే బ్యాంకింగ్ కార్యకలాపాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. ఆ వేగంతో ఒక్కసారిగా ఖాళీలు ఏర్పడ్డాయి. ఒకప్పుడు ఫైనాన్షియల్ గ్రాడ్యుయేట్లకు పరిమితమైన బ్యాంకు ఉద్యోగాలు నేడు అన్ని వర్గాలకు చెందిన విద్యావంతులను ఆకర్షించడం మొదలుపెట్టాయి. బ్యాంకులకు సైతం అన్ని సామర్థ్యాలు కలిగిన మానవ వనరులు అవసరమవుతున్నాయి. వివిధ స్థాయుల్లోని కార్యకలాపాలను చక్కబెట్టేందుకు ఆయా అర్హతలు ఉన్న గ్రాడ్యుయేట్ల అవసరం పెరుగుతోంది.

మరోవైపు భారత ఆర్థిక ప్రగతి జోరందుకుంది. అదంతా బ్యాంకుల ద్వారా సాగుతోంది. ఫలితంగా బ్యాంకులు నేడు యువతకు మంచి అవకాశాలను పెద్ద ఎత్తున అందించే స్థాయిలో ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ సేవలు విభిన్నంగా మారాయి. కస్టమర్లతో లావాదేవీలకు మించిన కార్యకలాపాలను చక్కబెట్టాల్సిన పరిస్థితుల్లో నేడు బ్యాంకింగ్ రంగముంది. దాంతో అవకాశాలూ పెరిగాయన్నది సుస్పష్టమవుతోంది. ఇప్పటి బ్యాంకింగ్ వాతావరణంలో ఇమిడిపోవాలంటే యువతకు ముఖ్యంగా మంచి కమ్యూనికేషన్, మేనేజీరియల్, అనలిటికల్ నైపుణ్యాలు చాలా బాగుండాలి. ఇవి ఎంత బాగుంటే అంత చక్కగా ఇప్పటి బ్యాంకింగ్ రంగంలో నిలదొక్కుకోవచ్చని చెప్పవచ్చు.

## ఎదుగుదల

కెరీర్ ఎదుగదల విషయంలో బ్యాంకింగ్ రంగాన్ని ఒక పద్ధతైన ప్రభుత్వ రంగ వ్యవస్థగా పేర్కొనవచ్చు. ప్రతిభ అంతకుమించి శక్తియుక్తులు మాత్రమే బ్యాంకింగ్ రంగంలో అభ్యర్థి ఎదుగుదలకు ప్రామాణికంగా ఉంటాయి. అవసరానికి తగ్గట్టు తెలివైన, కష్టపడి పనిచేసే, జ్ఞానవంతులైన యువతనే బ్యాంకుల్లోకి తీసుకుంటున్నారు. వారు మాత్రమే అనతికాలంలో మంచి వేతన స్కేళ్ళను పొదగలుగుతున్నారు.

బ్యాంకుల్లో క్లర్క్‌గా చేరే వ్యక్తి నిబంధనల ప్రకారం ఆఫీసర్లుగా ప్రమోట్ అవుతారు. అయితే కొన్ని బ్యాంకుల్లో తెలివైన అభ్యర్థులు ఒక్క ఏడాది వ్యవధిలోనే నేడు ఆఫీసర్లు కాగలుగుతున్నారు. రెండు, మూడు స్థాయుల్లో ఉండే మిడిల్ మేనేజ్‌మెంట్ అధికారులకు ఇప్పుడు మంచి వేతన స్కేళ్ళు అందుతున్నాయి. వృత్తి నైపుణ్యం అంటే ఎంబీఏ, సీఏ, వంటి అర్హతలు ఉన్న వ్యక్తులు వీటిని అందుకుంటున్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఇప్పుడు సీనియర్ అధికారులుగా ఉన్న పలువురు క్లర్కులుగానో, స్కేల్ వన్ అధికారులుగానో కెరీర్ మొదలుపెట్టారు. కాలక్రమంలో జనరల్ మేనేజర్లుగా ఎదిగారు. దాని తరవాతి స్థాయి అంటే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లేదంటే ఛైర్మన్ కాగలరు. ఇవి బ్యాంకుల్లో అతి పెద్ద హోదా కలిగినవి. బ్యాంకులు వేటికవి కాకుండా కేవలం భారత ప్రభుత్వం మాత్రమే ఆయా పోస్టులను భర్తీ చేస్తుంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో చాలావాటికి విదేశీ బ్రాంచీలు ఉన్నాయి. అలాంటివాటిలో చేరడం ద్వారా విదేశాల్లో ఉద్యోగం చేసే అవకాశం అభ్యర్థులకు లభిస్తుంది.

ముఖ్యంగా ఈ కొత్త పోటీ అభ్యర్థులకు కొన్ని సవాళ్ళను విసురుతోంది. వినియోగదారుల అవసరాలను తీర్చే సరికొత్త ఉత్పత్తులను అదీ టెక్నాలజీ సహాయంతో అందించాల్సిన అవసరం ఏర్పడింది.

**ప్రస్తుతం బ్యాంకింగ్ కార్యకలాపాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. దీంతో ఒక్కసారిగా ఖాళీలు ఏర్పడ్డాయి. ఒకప్పుడు ఫైనాన్షియల్ గ్రాడ్యుయేట్లకు పరిమితమైన బ్యాంకు ఉద్యోగాలు నేడు అన్ని వర్గాలకు చెందిన విద్యావంతులను ఆకర్షించడం మొదలుపెట్టాయి. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఐటి తదితర గ్రాడ్యుయేట్లకు సైతం బ్యాంకులు ఆహ్వానిస్తున్నాయి. వివిధ స్థాయుల్లోని కార్యకలాపాలను చక్కబెట్టేందుకు ఆయా అర్హతలు ఉన్న గ్రాడ్యుయేట్ల అవసరం పెరుగుతోంది.**

ఇందుకోసం సరికొత్త నైపుణ్యాలు పర్సనల్ బ్యాంకర్ ధోరణిలో ప్రతిఫలించాల్సి ఉంది.

1. ప్రజల నైపుణ్యాలు
2. వ్యవస్థాగతమైన నైపుణ్యాలు
3. ప్రొడక్ట్ నాలెడ్జ్ – దాన్ని వినియోగదారుడి అవసరాలకు అనుగుణ్యంగా మార్చగలచడం
4. త్వరగా నేర్చుకునే సామర్థ్యాలు
5. అనలిటికల్ నైపుణ్యాలు
6. వివిధ కార్యకలాపాల్లో సమున్నత
7. బిజినెస్ విశ్లేషణ, ప్రాసెస్ మెరుగుదల.

**విస్తృతి, బ్యాంకింగ్ రంగంలో ఇటీవలి పరిణామాలు:** స్వదేశంతో బలమైన సంబంధ బాంధవ్యాలు కలిగి ఉన్న భారతీయులు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బ్యాంకింగ్ సర్వీసులను కోరుకుంటున్నారు. దాంతో బ్యాంకులు భిన్న కార్యకలాపాలను నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. క్రెడిట్ కార్డులు, కన్జ్యూమర్ ఫైనాన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్, లైఫ్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, మ్యూచువల్ ఫండ్స్, పెన్షన్ ఫండ్ రెగ్యులేషన్, స్టాక్ బ్రోకింగ్ సర్వీసెస్, కస్టోడియన్ సర్వీసెస్, ప్రైవేటు ఈక్విటీ తదిరాలను అలాంటి కస్టమర్లకు అందించాల్సి వస్తోంది. ఇదే విషయాన్ని మరో కోణం చెప్పుకొంటే వాటన్నింటినీ సమర్థంగా నిర్వహించే నైపుణ్యం కలిగిన మానవ వనరులు నేడు అవసరమవుతున్నాయి. బ్యాంకింగ్ రంగ విస్తృతి అదేవిధంగా ఇతర ఫైనాన్షియల్ రంగాలు అంటే ఇన్సూరెన్స్, ఎన్‌బీఎఫ్‌సీ, కేపిటల్ మార్కెట్లు, ఉద్యోగుల రిటైర్మెంట్, మరింత మందికి చేరువ కావడం వంటి వన్నీ ఈ రోజు యువతకు సరికొత్త అవకాశాలను కల్పిస్తున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిస్క్ మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, కస్టమర్ రిలేషన్స్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో సేవలు అందించేందుకు ప్రత్యేక సామర్థ్యాలు, పరిజ్ఞానం అవసరం.

రూ.వెయ్యికోట్ల మూలధనంతో ఆల్ ఉమెన్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం, ప్రత్యేకించి అందుకు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం; బ్యాంకింగ్ కార్యకలాపాల నిర్వహణకు కార్పొరేట్ హౌస్‌లు తదితరాలకు లైసెన్స్‌లు మంజూరు చేసే ప్రక్రియకు ఆర్‌బిఐ తెరతీయడం వంటివన్నీ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగ విస్తృతికి బాటలు పరిచేవేనని చెప్పవచ్చు.

## బ్యాంకింగ్ పరీక్షల స్వరూప స్వభావాలు

భారతీయ బ్యాంకుల్లో ప్రొబేషనరీ అధికారులు(జిబిఒ), క్లరికల్ కేడర్ (ఎస్‌డబ్ల్యుఒ), స్పెషలిస్ట్ ఆఫీసర్(ఎస్‌ఒ) కోసం సాధారణంగా పరీక్షలు జరుగుతుంటాయి. ప్రతిష్ఠాత్మక బ్యాంకుల్లో ఆయా పోస్టులు పొందేందుకు ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షలు ఇలా ఉన్నాయి.

- ఇరవై ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రొబేషనరీ ఆఫీసర్స్/ మేనేజ్‌మెంట్ ట్రైనీస్/ క్లర్క్స్/ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ అలాగే 82 రీజినల్ రూరల్ బ్యాంకుల్లో ఆఫీసర్లు, ఆఫీస్ అసిస్టెంట్స్ పోస్టుల కోసం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ నిర్వహించే కామన్ రిటెన్ ఎగ్జామినేషన్స్ రాయడం తప్పనిసరి.
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బ్యాంకుల్లో క్లర్కులు, ఆఫీసర్ల పోస్టుల కోసం ప్రత్యేక పరీక్ష నిర్వహిస్తారు.
- ప్రత్యేకించి కొన్ని ప్రైవేటు బ్యాంకుల కోసం కూడా పరీక్షలు జరుగుతాయి. (కెవిబి, టిఎంబి, కెబి వంటి పురాతన బ్యాంకులు కొన్ని ఐబిపిఎస్ నిర్వహించే పరీక్ష ఆధారంగా క్లరికల్, పీఓ పోస్టులను భర్తీ చేస్తుంటాయి)

**ఐబీపీఎస్ 2012 ఎగ్జామ్ గణాంకాలు**

- 2012లో ఐబీపీఎస్ నిర్వహించిన పీఓ సిడబ్ల్యుఇ – 2 పరీక్షకు ఏడున్నర లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.
- అదే ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన ఆర్‌ఆర్‌బీ సీడబ్ల్యుఇకి దాదాపుగా పన్నెండు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.
- ఐబీపీస్ డిసెంబర్‌లో నిర్వహించిన సిడబ్ల్యుఇ రెండో ఎగ్జామ్‌కు దాదాపుగా పది లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

**ఐబీపీఎస్ సిడబ్ల్యుఇ పీఓ 3:**

జూలై 10న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం విధించిన కొత్త మార్గదర్శకాలు

- కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- అభ్యర్థి వయోపరిమితిని 30 నుంచి 28 సంవత్సరాలకు తగ్గించారు.



– మనోజ్ సేథీ,
కోర్స్ డైరెక్టర్,
బ్యాంక్ పీఓ ఎగ్జామ్స్,
టైమ్

- కంప్యూటర్ లిటరసీని తప్పనిసరి చేశారు.

**అయితే జూలై 22న కొన్ని సవరణతో నోటిఫికేషన్‌ను మార్చారు. అవి ఇలా ఉన్నాయి.**

- విద్యార్హతను కేవలం డిగ్రీ ఉత్తీర్ణతగా మార్చారు. ఎలాంటి మార్కుల నిర్దిష్టత లేదు.
- వయస్సును మునపటికి మాదిరిగానే 30 సంవత్సరాలుగా ఉంచారు. కనీస వయస్సును మాత్రం 20 సంవత్సరాలుగానే ఉంచేశారు.
- కంప్యూటర్ లిటరసీ ఇప్పుడు తప్పనిసరి కాదు.

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఫీ చెల్లింపు తదితర విషయాల్లో కింది విధంగా మార్పులు చేశారు**

- ఏ డిసిప్లీన్‌లోనైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- జనరల్ కేటగిరి అభ్యర్థులకు వయోపరిమితి 30 సంవత్సరాలు. రిజర్వుడు కేటగిరి అభ్యర్థులకు నిబంధనల మేరకు వయస్సులో సడలింపు ఉంటుంది.
- ఈ సారి పరీక్ష పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుంది.
- గరిష్ఠంగా 200 మార్కులతో అయిదు భాగాలతో ఎగ్జామ్ ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు మాత్రమే. ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు అన్నది నోటిఫికేషన్‌లో లేదు. ఒక్కో కేటగిరి కింద అడిగే ప్రశ్నల విషయంలోనూ ఊహాగానాలే కొనసాగుతున్నాయి. సంబంధిత ఇన్ఫర్మేషన్ బుక్‌లెట్ విడుదలైన తరవాత మాత్రమే ఆ విషయంలో ఒక అవగాహనకు రాగలుగుతాం. డిస్క్రిప్టివ్ పరీక్షను ఈ సారి పూర్తిగా తొలగించారు.

## ప్రిపరేషన్

క్వాంటిటేటివ్ అండ్ రీజనింగ్ స్కిల్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్, కంప్యూటర్ లాంగ్వేజ్‌లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులు స్కోరులు సాధించగలరని చెప్పవచ్చు.

**క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్:**

పాఠశాల స్థాయి వరకు ఉండే మేథ్స్ ఫండమెంటల్స్‌పై అభ్యర్థులకు గట్టి పట్టు ఉండి తీరాలి. సింప్లిఫికేషన్స్ (బీఓడీఎంఎఎస్ రూల్), డేటా అనాల్సిస్‌పై కూడా దృష్టి కేంద్రీకరించాలి.

**రీజనింగ్:**

వెర్బల్ రీజనింగ్ అంటే జనరల్ ఇంటెలిజెన్స్, అనలిటికల్ పజిల్స్, క్రిటికల్ రీజినింగ్ అంశాలపై అభ్యర్థులు మంచి పట్టు కలిగి ఉండాలి.

**ఇంగ్లీషు లాంగ్వేజ్:**

రీడింగ్ కాంప్రహెన్షన్, ఒకాబులరీ, బేసిక్ ఫంక్షనల్ గ్రామర్‌పై అభ్యర్థులకు మంచి పట్టు ఉండాలి.

**జనరల్ అవేర్‌నెస్:**

ఈ విభాగంలో అడిగిన ప్రశ్నల్లో మూడో వంతు బ్యాంకింగ్ ఇండస్ట్రీ, సంబంధిత ఉత్పత్తులపై గత ప్రశ్న పత్రాల్లో వచ్చాయి. జరిగిన ఆరు నుంచి తొమ్మిది నెలల వరకు జరిగిన వివిధ సంఘటనలపై ప్రశ్నలు వస్తాయి. జాతీయ – అంతర్జాతీయ అంశాలు, భారత ఆర్థిక వ్యవస్థ, క్రీడలు, అవార్డులు, లిటరేచర్ వంటి వాటి నుంచి అడుగుతారు.

**కంప్యూటర్ నాలెడ్జ్:**

కంప్యూటర్ ఫండమెంటల్స్, బేసిక్ కంప్యూటర్ ఆర్కిటెక్చర్, ఆపరేటింగ్ సిస్టమ్, నెట్‌వర్క్స్, ఇంటర్నెట్, సాఫ్ట్‌వేర్ కాన్సెప్ట్స్, మెమరీ బేస్డ్ క్వశ్చన్స్, డీబీఎంఎస్, ఎంఎస్ ఆఫీస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు.